


# నవభూమి

జిల్లా అనుబంధం

17 మార్చి ,2025 సోమవారం పేజీలు:6

www.epaper.navabhoomi.in


# కోటా కంటే ఎక్కువ ఇళ్లు

- గిరిజనులు, దళితులు అధికంగా ఉన్న నియోజకవర్గాల్లో
- కోటా కంటే ఎక్కువ ఇళ్లు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- పూబల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన
- ఇల్లెందు నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి పొంగులేటి





**ఇల్లెందు మార్చి 16 నవభూమి ప్రతినిధి:** గిరిజనులు, దళితులు అధికంగా ఉన్న నియోజకవర్గాల్లో కోటా కంటే ఎక్కువ ఇందిరమ్మ ఇళ్లను ఇస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఇల్లందు నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి ఇల్లందు మండలంలోని పుబెల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే ఇందిరమ్మ ఇళ్లు అని, ఇందిరమ్మ ఇళ్లు అంటేనే కాంగ్రెస్ అని పేర్కొన్నారు. మార్చి చివరిలోగా యుద్ధప్రాతిపదికన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 119 నియోజకవర్గాల్లో నియోజక వర్గానికి 3,500 ఇళ్లు ఇచ్చే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. వీటిలో గిరిజనులు, దళితులు అధికంగా ఉన్న నియోజకవర్గాల్లో కోటా కంటే ఎక్కువ ఇళ్లు ఇస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 4,50,000 లక్షల ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రతిపక్షాల కాకిగోలలకు ఇక్కడ ఎవరూ అదిరేది లేదని స్పష్టం చేశారు. తొలి విడతలో పేదవాళ్ళల్లో బహుపేద వాళ్లకు ఇస్తున్నామని, విడతల వారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు.

# ఇందిరమ్మ ప్రభుత్వంలో విద్య, వైద్యానికి పెద్ద పీట

- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి







**ఇల్లెందు మార్చి 16 నవభూమి ప్రతినిధి:** ఇందిరమ్మ ప్రభుత్వంలో విద్య, వైద్యానికి పెద్ద పీట వేస్తున్నట్లు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఇల్లందు పట్టణం జేకే కాలనీలో కొత్తగా మంజూరైన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు పాలించి పేదలకు ఎటువంటి న్యాయం చేయలేదని విమర్శించారు. ఇప్పుడు కాంగ్రెస్ చేస్తుంటే చూసి ఓర్వలేక కాకిగోల చేస్తుందని తెలిపారు. వారి విమర్శలు తిప్పికొట్టేలా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే ఇల్లందులో రూ.35కోట్లతో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి శంఖుస్థాపన చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా విద్యకు ప్రాధాన్యత ఇచ్చే క్రమంలో భాగంగా 58 నియోజకవర్గాల్లో నియోజకవర్గానికి రూ.200 కోట్ల చొప్పున మొత్తం 11,600 కోట్లను కేటాయించుకోని ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో అన్ని నియోజకర్గాల్లోనూ ఈ స్కూల్స్ కి శంకుస్థాపన చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు, ఇల్లెందు హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ హర్షవర్ధన్, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# 5 డయాలసిస్ యూనిట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని





**కొత్తగూడెం మార్చి 16 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో కొత్తగా మంజూరైన అయిదు డయాలసిస్ యూనిట్లను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో సుమారు 200 మంది డయాలసిస్ పేషెంట్లు డయాలసిస్ కోసం సుదూర ప్రాంతాలకు వెళుతూ ప్రైవేటు ఆసుపత్రిలో వేలు ఖర్చు చేయవలసి వస్తుందని, ఈ ప్రాంత ప్రజలకు, జిల్లా ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం ఉండాలని ఆలోచన చేసి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రస్తుతం పాల్వంచకు 10 కొత్తగూడెం ప్రభుత్వాసుపత్రికి 10 డయాలసిస్ యూనిట్లు మంజూరు చేయించానన్నారు. అదనంగా మరో అయిదు డయాలసిస్ యూనిట్ల కోసం ప్రయత్నం చేస్తానని, కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రభుత్వ ఆసుపత్రిలో అధునాతన సౌకర్యాల కోసం తన వంతు కృషి నేను చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపర్డెంట్ ఎం.రాధామోహన్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, డి సి హెచ్ ఎస్ రవిబాబు, సిబ్బంది పాల్గొన్నారు

# హలో శుభోదయం కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

**ములకలపల్లి మార్చి 15 నవభూమి:** మండల కేంద్రంలో ఆదివారం ఉదయం హలో శుభోదయం కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పరిశుభ్రతకై ప్రాధమిక పాఠశాల పరిసరాలలోని వీధులలో ఉన్న చెత్తను ఆయనే స్వయంగా స్థానికులతో కలిసి చీపురు పట్టుకొని తొలగించడం జరిగింది. గ్రామాలను పరిశుభ్రంగా మనమే ఉంచుకోవాలని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలకు వ్యాధులు ప్రబలకుండా ఉంటుందని, ప్రజలే స్వయంగా విధులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఆనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎన్ఆర్ఈజీఎస్, ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల్లో కోటి 30 లక్షల వ్యయంతో మంజూరైన సీసీ రోడ్ల కు శంకుస్థాపనలు చేశారు. ఆనంతరం పలు కుటుంబాలను పరామర్శించి శుభ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రేవతి, పిఆర్ ఏఇ సురేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్ రావు, జిల్లా నాయకులు బత్తుల అంజి, కారం సుధీర్, కణితి సత్యనారాయణ, కరుటూరి కృష్ణ, పువ్వాల మంగపతి, శనగపాటి రవి, గాదె తిరుపతి రెడ్డి, శనగాపాటి అంజి, కొప్పుల రాంబాబు, వల్లపు మహేష్, మడకం శ్రీను, సురభి రాజేష్, నాగేశ్వరరావు, దుగ్గి సంపత్, నల్లి రాము, పాలకుర్తి సుమీత్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు



## నూతన గృహంలో ఎమ్మెల్యే పూజలు



**ఏనుకూరు, నవభూమి, మార్చి 16 :** మండల కాంగ్రెస్ నాయకులు మేడా ధర్మారావు ఇటీవల నిర్మాణం చేసుకున్న నూతన గృహంలో ఆదివారం వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. రేపల్లెవాడ ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపనకు వచ్చినాయన ప్రత్యేక ఆహ్వానం మేరకు మార్గమధ్యంలో ఆగి మేడ ధర్మారావు ఇంటికి వెళ్లి నూతన గృహంలో కొబ్బరికాయ కొట్టి పూజలు చేశారు. వారి కుటుంబ సభ్యులు సుఖశాంతులతో సకల సౌకర్యాలతో అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్,మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, గుత్తా వెంకటేశ్వరరావు, వేముల కృష్ణ ప్రసాద్, ఆనంద ప్రసాద్, చందమామ నరసింహారావు,నల్లమల శివకుమార్,సక్రు నాయక్,ముక్తి వెంకటేశ్వర్లు,మైసరావు, తాళ్లూరి నవీన్, సాయిల్ నాగయ్య, భూక్యాలాలు నాయక్,బామ్మ నాయక్,గుర్రం రవి తదితరులు పాల్గొన్నారు

## యువతరానికి సదవకాశం రాజీవ్ యువ వికాసం

### నేటి నుంచి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తులు స్వీకరణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ యువకులు అర్హులు గరిష్టంగా 3 లక్షల వరకు సబ్సిడీతో ఋణ సదుపాయం



**జూలురుపాడు,మార్చి 16 (నవభూమి ప్రతినిధి)–** రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ యువతకు రాజీవ్ యువ వికాసం పథకం గొప్ప సదవకాశమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోతు మంగి లాల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం ద్వారా స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేసేందుకు నేటి నుంచి దరఖాస్తులు స్వీకరణ ప్రారంభం కానుంది.దరఖాస్తుల స్వీకరణ కోసం సంబంధిత కార్పొరేషన్లు నోటిఫికేషన్లు జారీ చేశాయి. 6 వేల కోట్ల ఖర్చుతో ప్రభుత్వం రాయితీ రుణాలను ఐదు లక్షల మంది యువకులకు అందించనుంది.ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు దరఖాస్తుల పరిశీలన జరగనుంది. జూన్ 2వ తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలను మంజూరు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించినట్లు ఆయన వెల్లడించారు. మండలంలోని అర్హులైన యువతి యువకులు దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలని మంగి లాల్ ఒక ప్రకటనలో తెలిపారు

## కాచవరంలో పేకాట రాయుళ్ల అరెస్ట్

**ఏర్రుపాలెం, నవభూమి,మార్చి16:** మండల పరిధిలోనికాచారం గ్రామ శివారు మొక్కజొన్న తోటలో పేకాట ఆడుతుండ గా ఆదివారం ఎర్రుపాలెం పోలీస్ సిబ్బంది దాడిచేసి ఆరుగురు పేకాట రాయుళ్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.ఈ దాడిలో ఆరుగురిని పట్టుకొనగా ఒక వ్యక్తి పరరీలో ఉన్నాడని,వారి వద్దనుండి 3 వేల రూపాయల నగదు,4 బైక్ లు,5 సెల్ ఫోన్లు,పేక ముక్కలు సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

## మిషన్ భగీరథ ఉన్నా గొంతెండుతున్న దుబ్బతండా

- ఆగ్రహించిన ఆందోళన చేపట్టిన తండా వాసులు
- వికలాంగునితో సహా వాటర్ ట్యాంక్ పైకి ఎక్కి నిరసన
- ఎమ్మెల్యే రాందాస్ హామీతో నిరసన విరమణ







**జూలూరుపాడు,మార్చి 16 (నవభూమి ప్రతినిధి)** ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఉద్దేశించిన మిషన్ భగీరథ పథకం అధికారుల పర్యవేక్షణ లోపంతో చివరకు నామ మాత్రంగా మిగిలిన సన్నివేశం మండలంలోని కాకర్ల గ్రామ పంచాయతి దుబ్బతండా లో ఆవిష్కృతమైనది.

ప్రస్తుత వేసవి సీజన్ లో మార్చి నెలలోనే రికార్డు స్థాయిలో ఎండలు పెరగటంతో భూగర్భ జలాలు అడుగంటి పోయాయి.దానికి తోడు మిషన్ భగీరథ పథకం పనిచేయక పోవటంతో దుబ్బతండా గ్రామ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పొలాలలో పనికి వెళ్ళిన ప్రజలు సాయంత్రం వేళ ఇంటికి వచ్చి పొలాలలోని మోటర్ల నుంచి నీళ్లు తెచ్చుకోవటం తీవ్ర సమస్యగా మారి ఆదివారం ఆందోళన కు దారితీసింది. తండాకు చెందిన యువకులు వికలాంగుని తో సహా వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన వ్యక్తం చేశారు.సమాచారం అందుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంగి లాల్,పార్టీ జిల్లా నాయకులు దొండపాటి శ్రీనివాస రావు (వాసు) సంఘటనా స్థలానికి చేరుకొని గ్రామస్థులను సంప్రదించి అధికారులతో సమస్య పరిష్కరిస్తామని నచ్చ చెప్పారు.వారు స్థానిక ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ను చరవాణి లో సంప్రదించి సమస్య తీవ్రత ను వివరించారు. తక్షణమే సమస్య పరిష్కరిస్తానని హామీ ఇవ్వటంతో గ్రామస్థులు ఆందోళన విరమించారు.

## అన్నపురెడ్డిపల్లి మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె







**అన్నపురెడ్డిపల్లి మార్చి 16 నవభూమి:** అన్నపురెడ్డిపల్లి మండలం తొట్టిపంపు, పెంట్లం, రంగాపురం గ్రామాలలో ఎస్ సీ సబ్ ప్లాన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీసీ రోడ్ల పనులకు శంఖుస్థాపనలు చేసి నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ. అనంతరం పెంట్లం గ్రామంలో బీరప్ప దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయకమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పలు గ్రామాలలో జరుగుతున్న వివాహ వేడుకలలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పర్స వెంకటేశ్వరావు, వేముల రమణ రావు, మండల అధ్యక్షుడు వనమా గాంధీ, యువజన అధ్యక్షుడు వేముల నరేష్ బాబు, భిమిరెడ్డి రాంమిరెడ్డి, గణపతి రెడ్డి, ఎల్లయ్య, వెంకన్న, కట్టా శివ, నాగేశ్వరావు, వెంకటేశ్వర్లు, లక్మారెడ్డి, జమల్లయ్య, వెంకటరావు, లక్మాణ రావు, రాజా, క్రిష్ణ, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

- నియోజకవర్గానికి రూ.పదికోట్ల యాభై లక్షలు మంజూరు
- ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**ఏనుకూరు, నవభూమి, మార్చి 16 :** రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు. స్థానిక కస్తూర్బా పాఠశాలలో ఆదివారం బాలికలకు కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాభివృద్ధి కోసం నియోజకవర్గానికి 10 కోట్ల 50 లక్షలు మంజూరు చేస్తే దీనిలో అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి కోసం తాను మూడు కోట్ల 50 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు. హాస్టల్లో విద్యార్థులు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని సూచించారు. విద్యార్థులంతా ప్రభుత్వం మంజూరు చేస్తున్న పథకాలు ఉపయోగించుకొని ఆటల్లో పాటల్లో చదువుల్లో అన్నింటిలో ముందుండాలని కోరారు. ఉపాధ్యాయులు మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. హాస్టల్లో ఉండే విద్యార్థులందరినీ ఉపాధ్యాయులంతా తమ పిల్లల్లాగా చూసుకొని వారి అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ లావణ్య వైద్యాధికారులు సాయి నందిత,రాములు విద్యార్థులు పాల్గొన్నారు

# స్నేహితుని పాడే మోసిన మాజీ ఎంపీ నందిగం సురేష్



**ఏర్రుపాలెం, నవభూమి,మార్చి 16:** మండల కేంద్రంఎర్రుపాలెం గ్రామానికి చెందిన కూరగాయల వ్యాపారిజానకి వెంకట శివ(55) శనివారం గుండెపోటుతో మృతి చెందారు.వార్త తెలిసిన బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్ స్థానిక స్నేహితులతో కలసి శివ మృతదేహాన్ని సందర్శించి కన్నీటి పర్యంతమయ్యారు. పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు.శివ అంతిమయాత్రలో పాల్గొని ఆయన మృతదేహాన్ని మోశారు.స్నేహితుని మరణ వార్త తెలిసి వచ్చి కార్యక్రమాలు పాల్గొని మృతదేహాన్ని మోసిన మాజీ ఎంపీ సురేష్ ను తోటి స్నేహితులు, గ్రామస్తులు అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము చిన్నతనంలో ఎర్రుపాలెం ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే రోజుల నుండి మంచి స్నేహితులుగా ఉండేవారమని శివ ఆకస్మికంగా మృతి చెందడంతో బాధకు గురి చేసిందన్నారు.ఆయన ఆత్మకుశాంతి చేకూరాలని అన్నారు.జానకి శివకుభార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.మండలం లోని వివిధ రాజకీయ పార్టీలనాయకులు, స్నేహితులు,గురుకుల,కస్తూరిబా గాంధీ పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బందిమృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

# జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్యను కలిసిన, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**పాల్వంచ మార్చి 16 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య ను రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం రాత్రి భద్రాచలంలోని పొదెం కార్యాలయంలో కలిసిన కొత్వాల రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి చర్చించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులను కొత్వాల శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు బాదార్ల జోషి, బాలినేని నాగేశ్వరరావు, గంధం నర్సింహారావు, ఉండేటి శాంతివర్ధన్, బండి ఉదయ్, బానోత్ బాలాజీ, ఎలికా వెంకట్రావు, భావ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి



**గుండాల మార్చి 16 నవభూమి:** వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్స్ గుండాల ఆధ్వర్యంలో గుండాల గ్రామంలో పొట్టి శ్రీరాములు 125 జయంతిని పురస్కరించుకొని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్స్ గుండాల అధ్యక్షులు మానాల శ్రావణ్ కుమార్, కార్యదర్శి మానాల ఉపేందర్, ట్రెజరర్ గౌరిశెట్టి శరత్ కుమార్, మానాల వీరన్న, మానాల ప్రభాకర్, తవిడిశెట్టి నాగరాజు, తవిడి శెట్టి రాంబాబు, శ్రీరంగం శ్రీనివాస్, అయిత శ్రీశైలం, పూజిత్, పాలడుగు భరత్ పాల్గొన్నారు

# సంక్షేమ బోర్డు రద్దు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

- మార్చి 28న చలో ఢిల్లీ
- బిల్డింగ్ కన్స్ట్రక్షన్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నిమ్మటూరి




**సత్తుపల్లి, నవభూమి, మార్చి 16 :** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును రద్దు చేయాలని నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలి ఏఐటీయూసీ అనుబంధ బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నిమ్మటూరి రామకృష్ణ డిమాండ్ చేశారు. కేంద్ర పెద్దల్లో చలనం తెచ్చేందుకు చలో ఢిల్లీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఆదివారం మండల పరిధిలోని గంగారం తాపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం నిమ్మటూరు రామకృష్ణ మాట్లాడుతూ భారత దేశంలో నిర్మాణ రంగం చాలా కీలకమైందన్నారు. ఈ రంగంలో దేశవ్యాప్తంగా 10 కోట్లకు పైగా కార్మికులు పనిచేస్తున్నారన్నారు. నిర్మాణ రంగంలో పనిచేయు కార్మికులకు సమగ్రమైన సంక్షేమ చట్టాన్ని తీసుకురావాలన్నారు. ఏఐటియుసి నాయకత్వంలో నిర్వహించిన పోరాటాల ఫలితంగా 1996లో ఆనాటి యుడిఎఫ్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి చట్టం చేసిందన్నారు. ఈ చట్టానికి అనుకూలంగా నిర్మాణ కార్మికుల సంక్షేమం కొరకు నిర్మాణ పనుల నుండి ఒక్క శాతం సెస్సు వసూలు చేసి కార్మిక సంక్షేమానికి ఉపయోగించాలని ఆ చట్టంలో నిర్దేశించారన్నారు. సెస్సుచట్టం 1996లో అమల్లోకి వచ్చినప్పటికీ ఉమ్మడి రాష్ట్రంలో 2009 నుంచి సంక్షేమ బోర్డు అమలు పరచడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో 2015లో ప్రత్యేక బోర్డు ఏర్పాటు జరిగిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న సెస్సుడబ్బులు తెలంగాణకు నేటికీ బదిలాయించబడ లేదన్నారు. ప్రస్తుతం బోర్డులో 18 లక్షల మంది సభ్యులుగా ఉన్నారన్నారు. అదేవిధంగా సెస్సుద్వారా 2500 కోట్లు కు పైగా సమకూర్చబడినవన్నారు. ప్రస్తుతం ఉన్న సంక్షేమ చట్టంలో నిబంధనలు ఆయా రాష్ట్రాలకు అనుకూలంగా మార్పులు చేసుకునే విధంగా ఉన్నాయన్నారు. దేశవ్యాప్తంగా ఏక రీతి చట్టం ఉండాలన్నారు. సభ్యుల నమోదు, సభ్యులకు గుర్తింపు కార్డులు, సభ్యత్వ రెన్యువల్, ప్రమాద పరిహారం అన్ని ప్రాంతాల్లో సమంగా అమలు చేయాలన్నారు. 60 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ అందించాలన్నారు. వలస కార్మికులకు ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రంలో పనిచేసే విధంగా చట్టంలో మార్పులు తేవాలన్నారు. దేశంలో ఎక్కడ పని చేసినా చట్టపరంగా రక్షణ కల్పించేందుకు, ప్రమాద బీమా పొందేందుకు దేశవ్యాప్త గుర్తింపు కార్డులు అందజేయాలన్నారు. సంక్షేమ బోర్డును రద్దు చేసే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలన్నారు. ఈ అంశాలపై ఆలిండియా కాన్ ఫెడరేషన్ ఆఫ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఎ ఐ సి బి సి డబ్ల్యు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈనెల 28న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని రామకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కంచి శ్రీనివాసరావు, భవాని, వెంకట్రావు, నాగేశ్వరావు, మాల్యాద్రి, పుల్లయ్య, ప్రసాద్, సత్యం పాల్గొన్నారు.

# జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

- క్షమాపణ చెప్పాలని డిమాండ్
- కల్లూరు మండల కాంగ్రెస్ కమిటీ









**కల్లూరు, నవభూమి, మార్చి 16:** తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ పై, అసెంబ్లీలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు జగదీశ్వర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ, ఆదివారం కల్లూరు మెయిన్ సెంటర్లో ఆయన దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ నాయకులు దహనం చేసి నిరసన తెలిపారు. దళిత స్పీకర్, దళితులను, బీసీలను చిన్న చూపులు చూడటం వారిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం బి ఆర్ ఎస్ పార్టీ కి అలవాటైన పనేనని, తెలంగాణ వస్తే దళితులను ముఖ్యమంత్రి ని చేస్తానని కేసీఆర్ మాట తప్పాడని, అదే అలవాటు బీఆర్ఎస్ నాయకులు అలవర్చుకున్నారని ఎద్దేవాచేశారు. దళితులు, బీసీ లపై మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమంలో జాతీయ రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోగా, పోలీసులు జోక్యం చేసుకొని, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ బాగం నీరజ, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, భాగం ప్రభాకర్ రావు, నగేష్, ఏనుగు సత్యంబాబు, మండల కాంగ్రెస్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పెద్దమ్మ తల్లిని అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు



**పాల్వంచ టౌన్ మార్చి 16 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మ గుడి)లో ఆదివారం అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండి పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండే కాక ఇతర జిల్లాల నుండి భక్తులు అత్యధిక సంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అదేవిధంగా శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో స్వామివారికి అభిషేకము లు నిర్వహించారు. మరియు అన్నప్రా శనలు వాహన పూజలు తలనీలాలు అమ్మవారికి ఒడి బియ్యం చీరలు కనుములు తదితర మొక్కులను చెల్లించుకుని అమ్మవారిని, స్వామివారిని దర్శించుకుని, తీర్థప్రసాదములనుస్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థానం సిబ్బంది, పర్యవేక్షించారని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి తెలిపారు

## ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాందాస్

### పైలెట్ గ్రామం అనంతారంలో కార్య క్రమం



**జూలురుపాడు,మార్చి 16 (నవభూమి ప్రతినిధి)** జనవరి 26న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు పథకాలలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ఒకటి.పనులు ప్రారంభించటానికి ఎం ఎల్ సి ఎన్నికల కోడ్ అడ్డంకి గా మారింది. ఎన్నికల కోడ్ 8వ తేదీ తో ముగియటంతో ప్రజా సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం వేగం పెంచింది.మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్ట్ క్రింద ఎంపిక చేసి పథకాలను అమలు చేయాలని నిశ్చయించింది. దానిలో బాగంగా అనంతారం గ్రామాన్ని దత్తత తీసుకుంది. ఆదివారం ఆ గ్రామంలో వైరా నియోజకవర్గ శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు.మధ్యాహ్నం రావలసిన ఎమ్మెల్యే ఇతర కార్య క్రమాల మూలంగా రాత్రి 9 గంటలకు గ్రామానికి చేరుకున్నారు.సుధీర్ఘ సమయ ఆయన రాక కోసం ఎదురు చూసిన ప్రజలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. మేళా తాళాలతో బాణ సంచా కాల్చుతు ఊరేగింపు తో ఆహ్వానం పలికారు.అనంతరం ఇందిరమ్మ ఇళ్ల కు శంకుస్థాపన చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తోందని అన్నారు.ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి,మంగీలాల్,దుద్దుకూరు మధు, వేల్పుల నరసింహారావు, ధరావతు రాంబాబు తది తరులు పాల్గొన్నారు.

# విద్య వైద్యానికే తన మొదటి ప్రాధాన్యత

- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- ఐదు అదనపు డయాలసిస్ బెడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే
- రోగులతో వైద్యులు వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలలి
- పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి ఆధునీకరణ పనులు త్వరలో ప్రారంభిస్తాం



**పాల్వంచ మార్చి 16 నవభూమి ప్రతినిధి:** విద్య వైద్యంకె తన మొదటి ప్రాధాన్యత ఉంటుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో నూతనంగా ఏర్పాటు చేసిన ఐదు అదనపు డయాలసిస్ బెడ్స్ ను కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం లో 10 బెడ్లతో కొత్తగూడెంలో, ఐదు బెడ్లతో పాల్వంచలో ఉన్న రోగుల సంఖ్యకు అనుగుణంగా మిషన్లు అందుబాటులో లేకపోవడంతో అత్యవసర డయాలసిస్ రోగులు ఇల్లందు, భద్రాచలం తోపాటు ఇతర ప్రాంతాలకు వెళుతూ ఆర్థికంగా ఇబ్బందులు గురి అవుతుండటంతోపాటు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. కొందరు ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించి పెద్దమొత్తంలో నష్టపోతున్నారునీ నా దృష్టికి వచ్చిన వెంటనే వైద్యశాఖ మంత్రి, అధికారులతో మాట్లాడి ప్రతిపాదనలు పంపి 40 లక్షల రూపాయలతో యూనిట్ ప్రారంభించామని, ఇప్పుడు అదనంగా పాల్వంచలో ఐదు కొత్తగూడెంలో ఐదు బెడ్లు ప్రారంభంతో ఈ ప్రాంత రోగుల బాధలు తీరుతాయిని అన్నారు. నియోజవర్గానికి అదనంగా మరో ఐదు బెడ్లు రానున్నాయని, రాష్ట్రవ్యాప్తంగా ఏ నియోజకవర్గంలో కూడా ఇన్ని డయాలసిస్ బెడ్లున్న నియోజకవర్గం లేదని తెలిపారు. రూ: 79 లక్షలతో ఆసుపత్రి ఆధునీకరణ పనులు కోసం ప్రతిపాదనను పంపగా పరిపాలన అనుమతులు వచ్చాయని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. విద్య, వైద్యంకు తన మొదటి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. వివిధ వ్యాధులతో ఆసుపత్రికి వచ్చే రోగులతో వైద్యులు వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సరైన వైద్యం అందించి వారి ప్రాణాలను కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవిబాబు, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరవు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, డి సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాసరావు, మన్యం వెంకన్న, జకరయ్య, నరహరి నాగేశ్వరరావు, వైఎస్ గిరి, బీవీ సత్యనారాయణ, రెహమాన్, కరీం, లాల్ పాషా, ఆదినారాయణ, హాస్పటల్ సూపర్డెంట్, ఆర్ ఎం ఓ ఆరోగ్యశ్రీ అధికారులు, డయాలసిస్ అధికారులు, విద్యుత్, రెవెన్యూ శాఖల అధికారులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అన్ని రాష్ట్రాలకు ఆదర్శం ఇందిరమ్మ ఇండ్లు

- రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలందరికీ మంజూరు
- వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్





**ఏన్కూరు, నవభూమి, మార్చి 16 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో మంజూరు అవుతున్న ఇందిరమ్మ ఇండ్లు అన్ని రాష్ట్రాలకు ఆదర్శమని రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని వైరా ఎమ్మెల్యే రామదాస్ నాయక్ అన్నారు. మండలంలోని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన రేపల్లెవాడ గ్రామంలో ఆదివారం ఇందిరమ్మ ఇళ్లకు ఎమ్మెల్యేశంకుస్థాపన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలో పరిపాలనలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకి ఎక్కడ కూడా ఒక ఇల్లు నిర్మాణం చేయలేదన్నారు. వైఎస్ఆర్ ప్రభుత్వం హయాంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు తప్ప గత ప్రభుత్వం ఎవరికి ఇండ్లు మంజూరు చేయకుండా పేదలని విస్మరించిందని విమర్శించారు. కెసిఆర్ ఫామ్ హౌస్ పరిమితమయ్యారు ఎవరిని పట్టించుకోవడం లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలందరికీ సమన్యాయం జరిగే విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్కరిని వదిలిపెట్టకుండా ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతామన్నారు. ఇల్లు కట్టుకోలేని పేదలకు లోను సౌకర్యం కల్పించి ఇల్లు కట్టుకునే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ మూడు నెలల్లో ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసి జూన్ నెల నాటికి గృహప్రవేశాలు చేస్తామన్నారు. అధికారులంతా రాజకీయాలు చేయకుండా ప్రతి పేదవానికి ఇల్లు నిర్మాణం జరిగే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు, వ్యవసాయ అధికారి నరసింహారావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువాల దుర్గాప్రసాద్, మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, జిల్లా నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, ఏ బ్లాక్ అధ్యక్షులు వేముల కృష్ణ ప్రసాద్, మేడ ధర్మారావు,కొణిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే నారాయణరావు,సక్రు నాయక్,ముక్తి వెంకటేశ్వర్లు,పటాన్ మజీద్ ఖాన్, నిమ్మల నాగేశ్వరరావు, లాలు నాయక్ దళపతి భువనేశ్వర్ రాజు,పంతగాని నరేష్,కట్ట సత్యనారాయణ, శోభన్ నాయక్,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరులు ఆర్థికంగా ఎదగాలి

**జిల్లా కుమ్మరి సంఘం అధ్యక్షులు బాడిషా శంకర్రావు**



**పాల్వంచ మార్చి 16 నవభూమి ప్రతినిధి:** ప్రభుత్వం కుమ్మరులకు కల్పిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కుమ్మరి సంఘం అధ్యక్షులు బాడిషా శంకర్రావు అన్నారు. అన్నపురెడ్డిపల్లి గ్రామంలో కుంభార్ సశక్తి కరణ్ కుమ్మరుల కులవృత్తుల శిక్షణా తరగతులను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ శిబిరానికి అర్హులైన కుమ్మరులు పాల్గొని సర్టిఫికెట్లను పొందాలని సూచించారు. ఆరోగ్యానికి ఉపయోగపడే మట్టి పాత్రలను ప్రజలు వినియోగించి కుమ్మరి కులవృత్తిని ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోరంపల్లి సత్యనారాయణ, అన్నపురెడ్డి పల్లి మండల కుమ్మరి సంఘం అధ్యక్షులు నాగరాజు, నాయకులు రాధారపు రంగారావు తదితరులు పాల్గొన్నారు

# 18న క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు ఎంపిక

**పాల్వంచ టౌన్ మార్చి 16 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల కమలాపురం క్రీడా మైదానంలో ఈనెల 18న క్రీడా పాఠశాలల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతా బుచ్చి రాములు ఆదివారం తెలిపారు. భద్రాచలం ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కిన్నెరసాని బాలురు, కాంచనపల్లి బాలికల క్రీడా పాఠశాలలో ఐదవ తరగతిలో ప్రవేశానికి ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మండలాల ముల్కలపల్లి, చుండ్రుగొండ, జూలూరుపాడు, సుజాతనగర్, చుంచుపల్లి, కొత్తగూడెం, పాల్వంచ, లక్ష్మీదేవి పల్లి మండలాలలో 2024- 2025 విద్యా సంవత్సరంలో అన్ని యాజమాన్య లలో నాల్గవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థులు మాత్రమే హాజరు కావాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల కమలాపురం బాలుర పాఠశాలలో ఉదయం 9:00 గంటలకు బ్యాటరీ టెస్ట్ ఎంపిక లు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతా బుచ్చి రాములు, క్రీడాధికారి బుల్లి గోపాల్ రావు, సహాయ క్రీడా అధికారి, కొమరం వెంకటనారాయణ లు తెలిపారు. క్రీడా పాఠశాలలో ఎంపికకు హాజరయ్యే విద్యార్థులు నాలుగో వ తరగతి చదువుతున్నట్లుగా, స్టడీ సర్టిఫికెట్ తో హాజరుకావాలని కోరారు

# ఐక్యమత్యమే మహాబలం - హమీద్ బాబా సైలని బాబా దర్గాలో ఇఫ్తార్ విందు

**ఓబులాపూర్ సైలాని నగర్ మార్చి 16 (నవభూమి):** దామెర మండలం ఓబులాపూర్ గ్రామ దగ్గరలో ఉన్న సైలని నగర్ లో వేలాది భక్తులకు పుణ్యప్రదేశంగా భావించబడుతున్నటువంటి సైలని బాబా దర్గాలు శైలని బాబా దర్గా పీఠాధిపతి హమీద్ బాబా ఈరోజు పవిత్రమైన రంజాన్ మాస పర్వదినంలో ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు అందరికీ ఇఫ్తార్ విందుకు ఆహ్వానించి ఇఫ్తార్ విందును సమకూర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు ముస్లిం సోదరులు బాబా అభిమానులు అందరూ భక్తిశ్రద్ధలతో ఐక్యమత్యంతో కులమతాలకు అతీతంగా పాల్గొని సైలని బాబా పీఠాధిపతి హమీద్ బాబా ఇచ్చిన ఇఫ్తార్ విందును స్వీకరించి బాబా గారికి అభినందనలు తెలియజేశారు కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల పరకాల బాలుర వన్ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ లాల్ హాట్కార్ ఆదేశాల అనుసారం ఉపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది. ఇందులో ఉపాధ్యాయులు డి నగేష్ పిఈటి వెంకటరమణ పాల్గొనడం జరిగింది

# కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి చూసి ఓర్వలేకే బిఆర్ఎస్ నిందారోపణలు

**■ రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**





**పాల్వంచ మార్చి 16 నవభూమి ప్రతినిధి:** తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేకే బిఆర్ఎస్ పార్టీ నిందారోపణలు చేస్తున్నదని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావుఅన్నారు. ఇటీవల అసీంబ్లీలో దళితుడైన స్పీకర్ ను మాజీ మంత్రి జగదీష్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ పాల్వంచలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్ దిష్టి బొమ్మకు శవ యాత్ర చేసి, దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. లికెసిఆర్, కేటీఆర్, జగదీష్ రెడ్డి డౌన్ డౌన్, బిఆర్ఎస్ పార్టీ డౌన్ డౌన్, దళిత స్పీకర్ పై బిఆర్ఎస్ అనుచిత వ్యాఖ్యలను ఖండించాలంటూ నినాదాలు చేసారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ రుణమాఫీ చేస్తానని వాగ్దానాలు చేసి, కనీసం వడ్డీలు కూడా మాఫీ చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకే దఫా రెండు లక్షల రుణ మాఫీ చొప్పున 21 వేల కోట్ల రూపాయలు రైతులకు రుణమాఫీ చేశారన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500 రూపాయలు గ్యాస్ సబ్సిడీ, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రైతు భీమా, ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు, గురుకులాల విద్యాలయాలు, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం వంటి పథకాలు చేపట్టారన్నారు. అనేక సంక్షేమ పథకాలను చేపడుతున్న కాంగ్రెస్ ను ఓర్వలేకే నిందారోపణలు చేస్తున్నారన్నారు. దళిత స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీష్ రెడ్డి ని వెంటనే పార్టీ నుండి బి ఆర్ఎస్ నాయకులు సస్పెండ్ చేయాలనీ, లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేసి, బిఆర్ఎస్ నాయకులకు తగిన గుణపాఠం నేర్పుతామని కొత్వాల హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, సొసైటీ డైరెక్టర్ చౌగాని పాపారావు, లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు కాల్వ భాస్కర్ రావు, బాలినేని నాగేశ్వరరావు, నల్లమల్ల సత్యం, గంధం నర్సింహారావు, షేక్ చాంద్ పాషా, కాపర్తి వెంకటాచారి, కాపా శ్రీను, డిష్ నాగేశ్వరరావు, వాసుమల్ల సుందర్ రావు, రాములు నాయక్, ధర్మసోత్ ఉందెర్ నాయక్, మస్నా శ్రీను, సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ షఫి, మురారి పద్మ, మహ్మద్ రఫీ, వేము రాంబాబు, బుశెట్టి సాంబయ్య, జల్లారపు నాగేశ్వరరావు, ఎండీ అబ్దుల్, షఫి, కళ్యాణ్, బండి ఉదయ్, జూపూడి ప్రభాకర్, జమాల్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రుపాలెంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు





**ఎర్రుపాలెం,నవభూమి,మార్చి 16:** మండలకేంద్రం ఎర్రుపాలెం గాంధీ సెంటర్ లో అమరజీవి పొట్టి శ్రీరాములు124 జయంతి వేడుకలను మండలం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.సేవా సమితి సభ్యులు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.స్వీట్లు మిఠాయిలు పంపిణీ చేశారు.అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగానికి నిదర్శనంగా జరిగిన ఈ కార్యక్రమంలో దూపకుంట్ల పుల్లారావు,నందనంపాటి మురళి,కొప్పు ప్రసాద్,పరమేశ్వరరావు స్థానిక పెద్దలు పాల్గొని పొట్టిశ్రీరాములు త్యాగాలను కొని యాడారు.పొట్టి శ్రీరాములు ఆత్మత్యాగం ఫలితంగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడిందని, ఆయన చేసిన త్యాగాలఫలితంగా భాష ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయని,58 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి అప్పటి కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగించి ఆంధ్రరాష్ట్రఏర్పాటుకుకారకుడు అయ్యాడనికొనియాడారు.ఈసందర్భంగా వాసవి క్లబ్ ఏర్రుపాలెంశాఖ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు,గాంధీ విగ్రహాల వద్ద మండల కేంద్రానికి వచ్చే ప్రయాణికులు, ప్రజల సౌకర్యార్థం శీతల మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు.మంచినీటి సౌకర్యాన్ని దుర్గా,సంధ్యప్రారంభించారు. లక్కీడిప్ ద్వారా షేక్ సైదాకు దుస్తులు బహుమతిగా అందించారు.కార్యక్రమా నికి వచ్చినవారిని వాసవిక్లబ్ ఇంటర్నేష నల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వివిన్ కే సి జి ఎఫ్ కొప్పు పరమేశ్వరరావు,క్లబ్ సభ్యులు అభినందించారు.

# స్పీకర్ అంటే బిఆర్ఎస్ నాయకులకు గౌరవం లేదు

**వికారాబాద్ మార్చి 16 నవభూమి ప్రతినిధి-** దళితులంటే బిఆర్ఎస్ నాయకులకు చిన్న చూపు అని కాంగ్రెస్ పార్టీ నవాబ్ పెట్ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షులు మీనేపల్లి శివప్రసాద్ అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ల దిష్టిబొమ్మలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నవాబ్ పేట్ మండల కేంద్రంలో దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిండు అసెంబ్లీలో అత్యంత గౌరవమైన హోదాలో ఉన్న స్పీకర్ పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడిన జగదీశ్వర్ రెడ్డి ని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడమే కాకుండా శాసన సభ సభ్యత్వాన్ని పూర్తిగా రద్దు చేయాలని అన్నారు. దళిత స్పీకర్ అయినందుకే ఆయనపై అగ్రకులానికి చెందిన జగదీశ్వర్ రెడ్డి చిందులు వేయడం తగదని హెచ్చరించారు. జగదీశ్వర్ రెడ్డి దళిత జాతికి వెంటనే క్షమాపణ చెప్పాలని, లేని ఎడల ఆయనను అడుగడుగునా అడ్డుకుంటామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులకు దళితులు అంటే గౌరవం లేదని మరోసారి అసెంబ్లీలో రుజువయిందని అన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది



**జన్నారం, నవభూమి :-** ఉత్తమ పౌరులను తీర్చిదిద్దడం లో ఉపాధ్యాయుని పాత్ర కీలకమైందని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జాడి రాజన్న అన్నారు కామేర రాజేశ్వర్- పద్మావతి ఆదివారం పిఎస్ హెచ్ఎం పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ పదవి విరమణ ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రభుత్వం వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగుల పదవి విరమణను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. . రాజేశ్వర్ విద్యాశాఖకు చేసిన సేవలను గురించి మాట్లాడుతూ పనిచేసిన పాఠశాలలో నర్సరీ నుంచి ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశ పెట్టి విద్యార్థుల యొక్క విద్యాభివృద్ధికి తోడ్పడ్డారని అతను చేసిన సేవలను కొనియాడారు.,ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ డి. ఏ ల లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ ఉపాధ్యాయుల పరస్పర బదిలీ ఉత్తరులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎస్ ఉద్యోగు ఉపాధ్యాయ రాష్ట్ర అధ్యక్షులు కమలాకర్ ఎస్సీ ఎస్టీ టియు రాష్ట్ర అధ్యక్షులు జాదవ్ వెంకటరావు ప్రముఖ కవి మురుమడుగుల రాజారావు, రాజేశ్వర్ ,ఎస్సీ ఎస్టీ టి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మండల అధ్యక్షులు తుంగూరు గోపాల్ జిల్లా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ప్రకాష్ నాయక్ ,మండల విద్యాధకారి విజయ్ కుమార్, పి.ఆర్ టి.యు మండల అధ్యక్షులు కట్ట రాజమమౌళి నిర్మల్ జిల్లా అధ్యక్షుడు భూక్యా రాజేష్ నాయక్ ,పిట్ట రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికంగా వెనకబడిన కుటుంబాలను ఆదుకోవడమే మన ప్రభుత్వం లక్ష్యం - ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**రాయపర్తి మార్చి 16 (నవభూమి ):** రాయపర్తి, తొర్రూర్ పెద్దవంగర మండలాలకు చెందిన 104 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 33,93,000 విలువైన సీఎం సహాయనిధి కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రజలకు ఆర్థిక సహాయం అందించడం ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కి, ఎమ్మెల్యే గకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బ్లాక్ మరియు వివిధ మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పేదవారికి ప్రభుత్వ వైద్యం అందుబాటులో తేవడమే లక్ష్యం

- విద్య, వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- ప్రతి నియోజకవర్గానికి 3500 ఇల్లు
- ఇల్లెందు పర్యటనలో మంత్రి పొంగులేటి

**ఇల్లెందు మార్చి 16 నవభూమి ప్రతినిధి:** కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అభివృద్ధికి కేరాఫ్ అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఇల్లందు మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క ఆమెని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లలో భాగంగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ముఖ్యంగా ప్రజాసంక్షేమమే ప్రభుత్వ చేయమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక బీఆర్ఎస్ అసత్య ఆరోపణలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో హామీల పేరుతో ప్రజలను మోసం చేశారే తప్ప ఏ ఒక్క అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల దరిచేరలేదని విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో పడవేసిన ఘనత ఒక్క బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వ అప్పుల వల్ల తమ ప్రభుత్వం అనేక ఇబ్బందులు పడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. ప్రాజెక్టుల పేరుతో రూ. లక్షల కోట్ల ప్రజాధనాన్ని గత ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని విమర్శించారు. పేదలలో బహు పేద వాళ్లకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగులేకున్నా కానీ రాబోయే కాలంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను కట్టి తీరుతామన్నారు. పేదవాడికి అండగా ఉండేలా ఈ ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల స్థాపనకు 58 నియోజకవర్గాలలో రూ. 11,600 కోట్లు మంజూరు చేసినట్టు పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదవాడి కష్టాలను విస్మరించిందని, ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలన ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమన్యాయం చేయడం జరుగుతుందని తెలిపారు. ఇల్లందు మండలంలోని పూబెల్లి గ్రామంలో మంజూరైన 83 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించి భూమి పూజ నిర్వహించామని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున మొదట విడతగా 58 నియోజకవర్గాలకు ఇందిరమ్మ ఇండ్లను అందించడం జరుగుతుందని, దాంట్లో భాగంగా ఇల్లందు నియోజకవర్గ పూబెల్లి గ్రామం నందు శంకుస్థాపన చేసి సుమారు 83 ఇళ్లను పైలెట్ ప్రాజెక్టుకింద అందించడం సంతోషకరమన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు పెట్టిన వెనకడుగు వేయకుండా ఇచ్చిన మాట నిలబెట్టుకుని రాబోయే కాలంలో 20 లక్షల ఇందిరమ్మ ఇల్లులు కట్టే విధంగా చిత్తశుద్ధితో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అదేవిదంగా సుమారుగా రూ. 37.52 కోట్లతో నిర్మించనున్న వంద పడకల ప్రభుత్వ వైద్యశాల నిర్మల పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వాలు పేదవాడి కష్టాలను విస్మరించాయని, ఈ ఇందిరమ్మ ప్రభుత్వంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పన, గిరిజన, బిసి, రైతుల అభివృద్ధి, పేదవాడికి చేసే సహాయంలో వెనకడుగు వేయకుండా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రం చేయని విధంగా ప్రతి నియోజకవర్గానికి రూ. 200 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మించనున్నట్లు తెలిపారు. మండలంలో ఆర్ అండ్ బి రోడ్డు నుండి బోయితండా వరకు రూ. 1.50 కోట్లు, రొంపేడు చెక్ పోస్ట్ నుండి మిట్టపల్లి వరకు రూ. 3 కోట్లు, ఆర్ అండ్ బి రోడ్డు నుండి మామిడిగుండాల వరకు రూ. 4.46 కోట్లతో బీటి రోడ్లు, ప్రత్యేక మరమత్తు పనులను శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, డిసిహెచ్ఎస్ డా. రవిబాబు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, కొత్తగూడెం ఆర్డీఓ మధు, ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను, ఇల్లందు, టేకులపల్లి సీఐలు బత్తుల సత్యనారాయణ, తాటిపాముల సురేష్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, ఇల్లెందు మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, భోళ్ల సూర్యం, దొడ్డా డానియల్, పులి సైదులు, చిల్లా శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు









## వికారాబాద్ సిద్దార్థ జూనియర్ కళాశాలలో 20 మంది విద్యార్థినుల అస్వస్థత పట్టించుకోని యాజమాన్యం

**వికారాబాద్, నవభూమి :-** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సిద్దార్థ జూనియర్ కళాశాల హాస్టల్ విద్యార్థినిలకు 20 మందికి పైగా అస్వస్థతకు గురి కావడం జరిగిందని విద్యార్థినీల యొక్క తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. విద్యార్థినీల తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని సిద్దార్థ జూనియర్ కళాశాల లేడీస్ హాస్టల్ నందు గత రెండు రోజుల క్రితం 20 మందికి పైగా విద్యార్థినీలకు అస్వస్థత గురి కావడం జరిగిందని ఆరోపిస్తున్నారు. ఫుడ్ పాయిజన్ అయిందా వాటర్ సమస్య వల్ల వచ్చిందా అనే విషయాన్ని తెలుసుకోవాలని వచ్చిన తల్లిదండ్రులకు కూడా హాస్టల్ యాజమాన్యం చివాట్లు పెడుతున్నట్లు పేర్కొన్నారు. ఓ విద్యార్థిని అనారోగ్యము




తో కడుపునొప్పితో కళ్ళు తిరిగి పడిపోయిన కానీ పట్టించుకోలేదని కళాశాల యాజమాన్యం పై మండిపడ్డారు. విద్యార్థినిలు అస్వస్థకు గురయ్యారని తల్లిదండ్రులు చూడటానికి వస్తే చివాట్లు పెడుతున్నారని ఆరోపిస్తున్నారు. సమస్య బహిర్గతంగా కాకుండా కళాశాల యాజమాన్యం ప్రయత్నిస్తుందని పేర్కొన్నారు.